Regd. No. H/NL 18

విడిప్రతి 40 పైసలు

శుక్రవారం 25-10-74

కౌసా+

చెంబామందు సేవించండి, ఆయాసము వెంటనే నివారణయగును. కళ్ళె శ్రీఘ తెగిపోయి హాయిగా నుండును. ఇసినోఫీలియా ... దాలామందికి వ్యాధిని శాశ్వతముగా నివారించి ... రములకు ... అద్భుతౌషధము వెల: 200 మి.లి రు. 4-75

ఏ. యస్. ఫార్మా

రాయాజీవీధి - నెల్లూరు

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 46 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 43

అన్ని రకములైన ఫ్యాన్సీవస్తువులకు

సందర్శించండి

ఉమామందిర్

ఫ్యాన్సీస్

ట్రంకురోడ్డు

నెల్లూరు

# ప్రధాని చిట్కా వైద్యంతో వేర్పాటును విడనాడినవారిలో ఆఖరువాడు చెన్నారెడ్డి!

డాక్టరు మర్రి చెన్నారెడ్డికి ఉత్తరప్రదేశ్ గవర్నరు పదవి ఇవ్వటంతో - ప్రధాని తలపెట్టిన రాష్ట్ర సమైక్యతాకృషి దాదాపు పూర్తికావస్తున్నది. దాదాపు అని ఎందు కంటున్నామంటే, పి. వి. నరసింహారావు గారు ఇంకా నిరుద్యోగిగానే వున్నారుకాబట్టి. అయినా ఆయన సమైక్యతావాది గనుక అంత ప్రమాదంలేదు.

ప్రధానిచేత 'మాంసం ముక్క' వేయ బడి నోరు మూయించబడిన వేర్పాటు వాదుల్లో డాక్టరు చెన్నారెడ్డిగారు ఆఖరు వారు. మాంసం ముక్క అనడం కాస్త



పరుషంగానే వుంటుంది. అయినా వాడక తప్పడంలేదు. తెలంగాణావైపు ప్రత్యేక రాష్ట్ర వాదానికి బీజగంథం పూసుకున్న వాడు డాక్టరు చెన్నారెడ్డి. మొన్న జైఆంధ్ర వుద్యమ సమయంలో కూడా రాష్ట్ర విభజనకు అనుకూలంగా తెలంగాణా ప్రజాభిప్రాయ సమీకరణకు ప్రత్యేక సంఘాన్ని పెట్టినవాడు డాక్టరు చెన్నారెడ్డి. అటువంటి చెన్నారెడ్డి లోకముడుచుకొన్నా డంటే, ఆరుసూత్రాల పథకాలు అష్ట సూత్రాల పథకాలమీద విశ్వాసంతోకాదు; పదవికోసం విశ్వాసాలు మార్చుకున్నాడని చెప్పాలి.

ఒక్క చెన్నారెడ్డేకాదు; వేర్పాటు వాదంతో చిందులు వేసిన ప్రతి ఒక్కర్నీ ప్రధాని పదవి చేతనే నోరుమూయించింది. ఆత్మాహుతి చేసుకుంటానన్న బి. వి. సుబ్బారెడ్డిగారిని ఉపముఖ్యమంత్రినే చేసింది; ఆయన జైఆంధ్ర ముఖ్యులందర్నీ మంత్రులను చేసింది. ముందు వరుసలో వీరినే కూర్చోబెట్టి వడ్డింపచేసింది; మిగిలిన అడుగు బడుగు సమైక్యతావాదులకు పంచి పెట్టించింది. ఎన్ని ప్రణాళికలు ఎన్నిసూత్రాలైతే వేర్పాటువాదులను వంచగలిగి వుండేది ప్రధాని? రాజకీయవాదుల మన స్తత్వవేత్త కాబట్టి, ఇందిరాగాంధీ చిట్కా వైద్యం చేసింది; తిక్కకుదిర్చింది. అందువల్ల ప్రధాని చిట్కావైద్యంతో వేర్పాటువాదాన్ని విడనాడినవారిలో డాక్టరు చెన్నారెడ్డి ఆఖరు వాడనడం అనుచితం కాదనుకుంటాను. రాజకీయాలలో అవినీతి అంటే ఇంతకంటే ఏముంటుంది?

ఉత్తరప్రదేశ్‌కు మనకు ఏదో బాదరాయణ బంధుత్వం వున్నట్టుంది. లేకుంటే ఆ రాష్ట్రం గవర్నరుగా నలుగురు ఆంధ్ర ప్రదేశ్‌వారు, అందులో ముగ్గురు తెలుగు వారు వరింపబడుతారా? గిరి, గోపాలరెడ్డి, యావర్‌జంగ్ ఇదివరలో యు. పి. గవర్నరు గిరి చేశారు; ఇప్పుడు డాక్టర్ చెన్నారెడ్డి.

చెన్నారెడ్డిగారి 'టెంపర్‌మెంటు'కు గవర్నరు పదవికి పొంతనం వుంటుందా అని మా అనుమానం. చెన్నారెడ్డిగారు ప్రుద్రేకి, కోపదారి, తొందరపాటుమనిషి; అంటే కుండ బ్రద్దలుకొట్టినట్టువ్యవహరించేమనిషి. ఆ తత్వానికి, గవర్నరు పదవికి ఎక్కడ కుదురుతుంది? అయినా ఈ రోజుల్లో గవర్నరు పదవులనేవి రాజకీయంగా పరిహారంగా, పారితోషికంగా పంపకమవు తున్న పదవులు. అందువల్ల తత్వాలనుబట్టి నిశ్చయించవలసిన అవసరంలేదు.

డాక్టరు చెన్నారెడ్డి ఎంత కోపదారి, ప్రుద్రేకి అంటే - ఒకసారి పందాయతీ ఎన్ని

—రాదవ నెన పేజీలో

# నాగరాజునిరాకరణ ఒక 'స్టంటు' కాదా?

'ఊబిలో దున్న' ఉత్తమనవల-అన్నది ఆం. ప్ర. సాహిత్య అకాడమీ. 'అకాడమీ యిచ్చే అర్హత మీకు లేదు'- అంటున్నాడా నవలారచయిత.

1973-74 ఉత్తమనవలగా 'ఊబిలో దున్న'ను ఎన్నికచేసి, వెయ్యినూటపదహార్ల బహుమతి ప్రకటించింది ఆం. ప్ర. సాహిత్య అకాడమీ. ఆ నవలా రచయిత శ్రీ వినుకొండ నాగరాజు బహుమతిని తిరస్కరించాడు.

నాగరాజు నవలాకారుడు మాత్రమే కాదు; పాత్రికేయుడుకూడా! హైదరాబాదు నుండి వెలువడుతున్న పక్షపత్రిక 'కమెండో'కు నాగరాజు సంపాదకుడు, ప్రచురణకర్త. 16 తేది 'కమెండో'లో తానెందుకు అకాడమీ అవార్డును తిరస్కరిస్తున్నాడో సుదీర్ఘంగా వివరించుకున్నాడు. 32 పుటల సంచికనంతటినీ తన తిరస్కారానికి, 'ఊబిలో దున్న'కూ అంకితం చేసుకున్నాడు.

## అకాడమీ అవార్డు వ్యవహారం

తన 'ఊబిలో దున్న'ను ఉత్తమ నవలగా నిర్ణయించే అర్హత అకాడమీకి లేదని నాగరాజు అభిప్రాయం. అందుకతను చెప్పే కారణాలను ఉటంకిస్తాము - 'ఈ అకాడమీలు చాలా లోపభూయిష్టంగా

—రాదవ నెన పేజీలో

మా అభిమానులకు - శ్రేయోభిలాషులకు

దశరా శుభాకాంక్షలు

మా వద్ద మీరు మెచ్చిన

కంచి, బెనారస్,

బెంగుళూరు, ధర్మవరం

పట్టు చీరెలు

డి. సి. యం., జియాజీ, గ్వాలియర్

షర్టింగ్స్, సూటింగ్స్

వగైరా అన్నిరకములు సరసమైన ధరలకు దొరకును

దయచేసి విచ్చేయండి.

శ్రీ నవీన్

వస్త్రాలయ

ట్రంకురోడ్డు - నెల్లూరు

ఫోన్ : 338

నెల్లూరుజిల్లా, రాయలసీమ జిల్లాల

పారిశ్రామిక వేత్తలకు

శుభవార్త!

ఫ్యాక్టరీలకు, గనులకు, రైసుమిల్లులకు, ఆయిల్‌మిల్లులకు

అవసరమయిన

పవర్ కెపాసిటర్లు

అన్నిసైజులవి మావద్ద వున్నవి.

మంచిక్వాలిటీ, సరసమైనధరలు (మద్రాసుకన్నతక్కువ)

మా ప్రత్యేకత

★ H. T. సప్లయి తీసుకొన్నవారికి పవర్ ఫ్యాక్టర్‌ను ఎక్కువ చేసి కరెంటుబిల్లులు తగ్గేవిధంగా సరియైన కెపాసిటర్లు ఫ్యాక్టరీలలో అమర్చబడును.

★ అన్నిసైజుల మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్ల రిపేరింగు, ట్రాన్స్‌ఫార్మర్ ఆయిలు ఫిల్టరేషన్ చేయబడును

★ ఫ్యాక్టరీలకు సంబంధించి ఎలక్ట్రికల్ లేఅవుట్స్ (Layouts) డ్రాయింగులు తయారుచేసి యివ్వబడును.

★ మీ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంటుకు సంబంధించిన అన్నిసమస్యల పరిష్కారములు సాంకేతికముగా మేము తీర్చగలము.

వెబర్ ఎలక్ట్రిక్ ప్రైవేట్ లిమిటెడ్

(కన్సల్టింగ్ ఇంజనీర్స్)

జిల్లాకోర్టు ఎదుట — అరవిందోనగర్

నెల్లూరు-3.

బ్యాండు మోతలు లేవు
విద్యుత్తోరణాలు లేవు
అతిథుల రావండావి లేదు
విందులు గిందులు అసలే లేవు!

# కుమారుని వివాహం ప్రధాని ఆదర్శం

పెళ్ళి అనే రెండక్షరాల తంతు, రెండు కీవితాలు ఏకమయ్యే ఆడంబర రహితంగా, అనర్భ్యప్రాయంగా జరగాలో మన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వరోకసారి నిరూపించింది. ఆమె రెండవ కుమారుడు సంజయ్ వివాహ మొన్న 28 తేది ఢిల్లిలో ఎట్లాటి ఆర్భాటాలూ లేకుండా, పెద్దబత్తలు, ఏ తినవూరిబర్చులు లేకుండా అతి నిరాడంబరంగా జరిగింది.

బ్యాండుమేళాల మోతల్లేవు, అతిథుల రావండావిలేదు, విద్యుత్తోరణాల అలంకరణల కోలాహలాల్లేవు సన్నగా మృదు మధురంగా సన్నాయిమేళం గాలిలో తేలి వస్తుంటే ఆ కళ్యాణోత్సవం అతిక్లుప్తంగా జరిగిపోయింది ఆ సన్నాయికూడా అక్కడ వాయించిందికాదు; రికార్డు సంగీతం!

పెళ్ళిపత్రికల ఆర్భాటంలేదు. ఇందిరా గాంధీ తన సన్నిహిత బంధువులు, ఆప్త మిత్రులకు జాబులు వంపింది 'బంధుమిత్ర పరివారసమేతముగా విచ్చేసి వధూవరుల నాశీర్వదించి, మా ఆతిథ్యము స్వీకరించి మమ్మానందింపజేయ ప్రార్థన, - అన్న మాటగలేదా జాబుల్లో. ఫలానా రోజున ఫలానాచోట నాకుమారుడి పెళ్ళి జరుగుతుంది; ఆశీర్వదించండి- అంతే. రమ్మన లేదు; విందు భోజనాలారగించమని లేదు. ఆశీర్వాది వదమంటే పెళ్ళికి హాజరయ్యి, అక్షింతలు చల్లితేనేకాదు; గ్రీటింగ్సుద్వారా కాని, టెలిఫోనుమీదకాని, జాబువ్రాసికాని ఆశీర్వదించవచ్చు.


పెళ్ళి జరిగిన తీరులోనేకాదు; కులవిభేదాలను పాటించక పోవడంలోనూ ఇది ఆదర్శవివాహమే! పెళ్ళికుమారుడి తండ్రి పార్సీ, తల్లి బ్రాహ్మణమహిళ; పెళ్ళి కుమార్తె మేనక సిక్కుయువతి. పెళ్ళిజరిగిందెక్కడో తెలుసా?-ఒక ముస్లిం గృహంలో! ఇందిరాగాంధీ కుమారులు ఆప్యాయతతో 'దాదా' అని సంబోధించే ఆ వృద్ధుడు, నెహ్రూకు అత్యంత సన్నిహితుడు అయిన మహమద్ యూనస్ ఇంట్లో సంజయ్ వివాహం జరిగింది. యూనస్ వధువు మేనతండ్రి లెఫ్టినెంట్ కల్నల్ తేజిందర్ సింగ్‌కుకూడా ఆప్తమిత్రుడు.

మరొకవిశేషం— పెళ్ళిలో దగ్గరబంధువులు తప్ప, రాజకీయ వాసనలు లేక పోవడం! మంత్రులు గింత్రులు ఎవ్వరూ పెళ్ళికి రాలేదు. దాదాపు 20 మందితో ఇందిరాగాంధీ పెళ్ళికి తరలివచ్చింది. ఢిల్లీ-పెళ్ళిళ్ళ రిజిస్ట్రారు పెళ్ళి జరిపించాడు. మంత్రాలు గింత్రాలు లేవు; ఆలివేటి కుండలు, అలకపాన్పు- లేవు సంజయ్, మేనక పూలమాలలు మార్చుకున్నారు. 15 నిమిషాల్లో పెళ్ళి జరిగిపోయింది.

పెళ్ళి అన్నది సమాజంలో తమతమ పలుకుబళ్ళను, అధిక్యాన్ని, ఆడంబరాలను ప్రదర్శించుకోడానికి ఉపయోగించుకుంటున్న రోజులివి. పెళ్ళిపత్రికల నుండి పందిళ్ళదాకా, విందుభోజనాలదాకా ఎంత ఆర్భాటంగా జరిపితే అంత గొప్ప అని భావిస్తున్న రోజులివి. పెళ్ళిలోని పవిత్రత పోయింది; హాయిపోయింది. అదొక కౌటుంబిక కార్యమనే ధ్యాస లేకుండా పోయింది. ఎంతఖర్చుచేస్తే అంత పేరుప్రతిష్ఠలు, ఎంతఎక్కువగా అతిథులు -కార్లున్న అతిథులువస్తే-అంత గౌరవంగా పరిగణింపబడుతోంది. మంత్రులు, ముఖ్యమంత్రులు వస్తే ఆ కళ్యాణమంటపం ధన్యమైనట్లు భావింపబడుతోంది. ఆ ఆడంబరాలు, అలంకారాలు చూస్తుంటే ఏవగింపు కలుగుతుంది; మొహం మొత్తుతుంది. ఆప్యాయత వుండదు; ఆదరం వుండదు. మనిషి స్థాయినిబట్టి, హోదానుబట్టి, పలుకుబడినిబట్టి మర్యాదలు జరుగుతుంటాయి.

పెళ్ళన్నది సమాజపరమైన కార్యమే. కాని వ్యక్తిగతమైంది కూడా. పదిమంది పాల్గొనవలసిందే; ఐతే అందులోని పవిత్రత పోకూడదు. ఆడంబరాలమాటున, ఆర్భాటాల చాటున 'పెళ్ళి' అనేమాటకు అర్థం మాసిపోకూడదు.

ఇందిరాగాంధీ కావాలనుకుంటే ఆకాశమంత పందిరివేయించి, ముత్యాలపల్లకిలో వధూవరులను ఊరేగించివుండవచ్చు. కాని నిరాడంబరతలోనే అందం, హుందా, ఉదాత్తత వున్నాయని ఆమె నిరూపించింది. ఆ ఒరవడిని అందరూ అనుసరిస్తే...!



మంత్రి ఆనం వెంకటరెడ్డిగారి వాకాడు సన్మానసభలో రాజ్యసభ సభ్యుడు జనార్ధనరెడ్డి వుపన్యాస విన్యాసం—వేదికమీద: పద్మశ్రీ కాంక్షప్పారెడ్డి, ఎం. ఎల్. ఏ. నానాదాస్, ఈపూరు కుమారస్వామిరెడ్డి, మంత్రి వెంకటరెడ్డి వగైరాలున్నారు.

## పంచాంగం

### స్వాతికార్తె

అక్టోబరు 24 తేదీ సాయంత్రము 4-22 గం. మొదలు నవంబరు 6 తేదీ రాత్రి 11-33 గం. వరకు స్వాతికార్తెయుండును. పూర్ణజలరాశి, అతివృష్టి.

### అక్టోబరు తిథులు

26 శని ఏకాదశి రా. 1-50 గ.వ.
27 ఆది ద్వాదశి రా. 3-31 గ.వ.
28 సోమ త్రయోదశి తె. 4-56 గ.వ.
29 మంగళ చతుర్దశి తె. 5-59 గ.వ.
30 బుధ పూర్ణిమ పూర్తి
31 గురు పూర్ణిమ ఉ. 6-28 గ.వ

### నవంబరు తిథి

1 శుక్ర కృష్ణపాడ్యమి ఉ. 6-34 గ.వ.
విదియ తె. 6-16 గ.వ


—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

## మంత్రి వెంకటరెడ్డి
(3వ పేజీ కొరవ)

శ్రీ ఎం. ఆదినారాయణరెడ్డి, ఎం. పి. బెజ్జపురి వెంకటరెడ్డి, బెజవాడ పాపిరెడ్డి, దివి శంకరయ్య వగైరాలు ప్రసంగించారు.

—ఇదీ ఆనం వెంకటరెడ్డి జిల్లాయాత్ర. మొత్తంమీద ఇది ఆనం వారి ప్రాబల్యమనండి, మంత్రిత్వ మహిమనండి, వెంకటరెడ్డిగారు వెళ్ళిన చోటంతా విజయోత్సవంగానే వుండింది; సంబరాల జాతర మాదిరే జరిగాయి స్వాగత సత్కారాలు. ఈ అనుకూలతను, అభిమానాన్ని చివరిదాకా నిల్పుకుని, తన పదవికి సార్థకత సంపాదించుకోగల్గితే వెంకటరెడ్డి ధన్యుడే!

నెల్లూరు, రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు
సదవకాశము



పవర్ కెపాసిటర్ల
లోటుతీరినది
రైసుమిల్లులకు, ఆయిల్ మిల్లులకు, ఫ్యాక్టరీలకు
పవర్ కెపాసిటర్లు
జి. ఇ. సి., కిల్‌బర్న్, క్రాంప్టన్, ఓల్టాస్, ఉషా,
1 K. V. A. R. నుండి 25 K. V. A. R. వరకు
మావద్ద రెడీస్టాకులు వున్నవి.
సరసమైన ధరలు మద్రాసుకు పోనక్కరలేదు.
అడ్వాన్సుపై ఆర్డరు తీసుకొనబడును. కావలసినవారు త్వరపడండి.
సుందరరాజులు & కో.,
గాంధీనగర్ - నెల్లూరు.
Phone : 477

మా అభిమానులందరికీ
విజయదశమికి
మా శుభాకాంక్షలు
రాయవరపు
శంకరయ్య & సన్సు
Cloth Merchants
ట్రంకురోడ్డు - నెల్లూరు
Telephone : 138
అశేష ప్రజల మన్నిక పొందిన మా సులభమైన బెనిఫిట్ స్కీములోచేరి మంచి వస్త్రములు తేలికగా పొందండి.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparajuvari Street, Nellore A. P